RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 04 సంచిక : 138 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ బుధవారం, ఏప్రిల్ 15, 2026 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 04 Issue :138 Rangareddy Editor: Ganji Venkatesh Tuesday, April 15, 2026 Pages:8 Price: 3/-

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి): రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

- కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ ద చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

పాట్నా,ఏప్రిల్14(పద్మక్రాంతి):



బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

3 లో

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్14(పద్మక్రాంతి):

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని



3 లో



## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా దైట్

03

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

> రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు.



## మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ

03

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేద్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్14(పద్మక్రాంతి):

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్దాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు.

03





## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

- గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్‌ఎస్ నేత కెటిఆర్

03

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్14(పద్మక్రాంతి):

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్య్రం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు



మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్

03

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ




- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

ఖమ్మం,ఏప్రిల్14(పద్మక్రాంతి):

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన

03



## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

3 లో

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

- గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్
- తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి

03




## సమ్మె యోచన విరమించండి

- మా తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):



ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా

03

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ,ఏప్రిల్14(పద్మక్రాంతి):

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు

03



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం


### యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

## ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెల్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# ఇద్దరు కొత్త బౌలర్ల హవా




## ▪ ఓటమిలోనూ రాజస్థాన్ రికార్డు

**హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):**

ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవ-ర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయ-ల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టుకోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. వారిద్దరి పోరాటంతో రాజస్థాన్ 159 పరుగుల వరకు చేరుకోగలిగింది. ఈ లెక్కన రాయల్స్ ఓటమిలోనూ చరిత్ర సృష్టించింది. 20 పరుగుల లోపు ఐదు వికెట్లు కోల్పోయిన ఏ జట్టు 150 పరుగుల మార్కును ఇప్పటి వరకు అందుకోలేదు. ఘోరంగా ఓడినప్పటికీ రాజస్థాన్ 150 మార్క్‌ను అందుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఇషాన్ కిషన్ (91) మె-రుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. క్లాసెన్ (40) ఓ మోస్తరుగా రాణించగా.. ఆఖర్లో నితీశ్ కుమార్ రెడ్డి (28),సలీల్ అరోరా (24 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. అనంతరం 217 పరుగుల లక్ష్య ఛేదనలో హింగే, సకిబ్ ధాటికి రాజస్థాన్ రాయల్స్ విలవిల్లాడిపోయింది. ఆ జట్టు అతికష్టం మీద 19 ఓవర్లలో 159 పరుగులు చేసి ఆలౌటైంది. అయితే ఈ ఇద్దరు బౌలర్లు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించారు.

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

- ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

**విజయవాడ,ఏప్రిల్14(పద్మక్రాంతి):**






డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.


# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

- షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి
- ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,ఏప్రిల్14(పద్మక్రాంతి):**







జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపా-యం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బ-ర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బ-ర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటి పేజీ తరువాయి ..

పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

మొదటి పేజీ తరువాయి ..

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్



పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను
తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు

మొదటి పేజీ తరువాయి ..

దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోదీని కోరారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటి పేజీ తరువాయి ..

ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

మొదటి పేజీ తరువాయి ..

న్యూఢిల్లీ,ఏప్రిల్14(పద్మక్రాంతి):

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

మొదటి పేజీ తరువాయి ..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను దమ్మి చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

మొదటి పేజీ తరువాయి ..

బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ్ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ్ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ్ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

మొదటి పేజీ తరువాయి ..

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు.
మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్




హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## సమ్మె యోచన విరమించండి

సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.
సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# గౌతమ్ నగర్ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రాపోలు రాములు**





**బోడుప్పల్, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గౌతం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించ నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలు, ఆకాంక్షల కోసం కృషి చేయాలని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని రాపోలు రాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూపతి సారయ్య, సలహాదారుడు ఎండి గఫర్, గౌరవ అధ్యక్షులు బుక్కి దుర్గయ్య, మాజీ అధ్యక్షులు పీజీ సుదర్శన్, కోశాధికారి వి వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉపేందర్ చారి, మల్లేష్. పి మహేష్, డి అంజయ్య గౌడ్, సాయిలు, అంజి, అబ్దుల్లా, ఇంతియాజ్, సాయి, శాంతి జైన్సింగ్, హనుమంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 14,(పద్మక్రాంతి ప్రతినిధి):**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఖిరిడి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన కేబీపీఏ జిల్లా కార్యదర్శి దుర్గం దినాకర్. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ ఆలోచనలకూ విరుద్ధంగా కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేలా దాని స్థానంలో మనువాద రాజ్యాంగం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే రాజ్యాంగ వ్యవస్థలను, దాని పునాదులను మార్చే ప్రయత్నం చేస్తుందని దేశాన్ని మత ఆధారంగా విభజిస్తుందని అన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలపై దాడులు పెరిగాయాని, ప్రభుత్వ ఎన్ సి ఆర్ టి నివేదికలు చుస్తే అర్థం అవుతుందని అన్నారు. రిజర్వేషన్ ను తొలిగించేందుకు దానిని బలహీన పర్చేలా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేట్ కరణ, సంక్షేమ రంగం నుండి తప్పుకునేలా వ్యవహారిస్తుందని తెలిపారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించడం, మతోన్మాద భావజాలనికి వ్యతిరేకంగా పోరాడటం, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటం ప్రజల తక్షణ కర్తవ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని, ఆయన ఆశించన సమానత్వ సమమాజాన్ని సాధించేందుకు కేవీపీస్ ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు దుర్గం. బుద్ధజి, సదాశివ్ ,మారుతి,తిరుపతి,విక్రు, రవీందర్,వెంకటేష్, మలి సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే,వాసు, ఒమాజీ యువకులు నిఖిల్,శ్రీకాంత్,జీవన్,శ్యామ్ రావు,మహిళలు,నిర్మల,అరుణ,రేష్మ,కళావతి, కమల తదితరులు పాల్గొన్నారు.



## కీ. శే ఆరేళ్ళ జంగ్లయ్య యాదవ్ సేవలు మరువలేనివి

**పద్మక్రాంతి ఏఫ్రీల్ 14, (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

లంగర్ హౌస్ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ గా, మరియు లంగర్ హౌస్ యాదవ సంఘం సీనియర్ సలహాదారు గా, లంగర్ హౌస్ బస్తీ అత్యంత సన్నిహితులుగా సీనియర్ సంఘం సేవకులుగా సలహాదారునిగా అనన్య సేవలందించిన కీ. శే ఆరేళ్ళ జంగ్లయ్య యాదవ్ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని పలువురు ప్రశంసించారు. కీ. శే ఆరేళ్ళ జంగ్లయ్య యాదవ్ దశదిన కర్మ లంగర్ హౌస్ లోని డిఫోర్ట్ ఫంక్షన్ హాల్ లో జరిగినది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కంటెస్టెడ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం కంటెస్టేడ్ ఎమ్మెల్యే జీవన్ సింగ్,కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ ఖాన్,కార్పొరేటర్ స్వామి యాదవ్, ఏ సి పి జావేద్ పీస్ కమిటీ మరియు మైత్రీ కమిటీ నాయకులు డి. నర్సింగ్ రావు గౌడ్, మాజీ కార్పొరేటర్ సి. ఉదయ్ కుమార్, గోల్కొండ జగదంబ టెంపుల్ మాజీ చైర్మెన్స్, లంగర్ హౌస్, గోల్కొండ,కార్వాన్ అర్ ఎస్,బిజెపి, కాంగ్రెస్ కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మరియు వివిధ ప్రాంతాల నాయకులు, బి ఆర్ ఎస్, బిజెపి , కాంగ్రెస్, ఎంఐఎం పార్టీ లకు సంబంధించిన నాయకులందరు హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో కీ. శే. అరేళ్ల జంగయ్య యాదవ్ కుమారులు అఖిల భారత యాదవ సంఘం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు ఆరేళ్ళ శ్రీశైలం యాదవ్ వారి సోదరుడు అఖిల భారత యాదవ్ సంఘం కోశాధికారి ఆరేళ్ళ వెంకటేష్ యాదవ్ లను హాజరైన వారంతా సమస్త ఆరేళ్ళ కుటుంబ సభ్యులకు ఈకార్యక్రమానికి హాజరైనవారంతా ప్రగాఢ సానుభూతి తెలుపి ఓదార్చారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి..

**హక్కుల కోసం పోరాడి స్వేచ్ఛ అందించిన మహానేత అంబేద్కర్**

**మెల్లగూడ తండా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ విస్లావత్ మంగ రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు**

**స్వతంత్ర భారతానికి బలమైన పునాది**



**షాద్ నగర్ 14 ఏప్రిల్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మేలగూడ తండా గ్రామపంచాయతీలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విస్లావత్ మంగ రవి నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంబేద్కర్ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి ప్రతి పౌరునికి హక్కులు, స్వేచ్ఛలు కల్పించిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం స్వతంత్ర భారతానికి బలమైన పునాదిగా నిలిచిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

యువత అంబేద్కర్ బాటలో నడిచి విద్య, హక్కులు, న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు. ఆయన ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ షేకర్, వార్డు సభ్యులు పట్లావత్ రాజు నాయక్, సెలవత్ శ్రీనివాసులు, కేతావత్ పర్య, అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి, లక్ష్మి, విస్లావత్ సోమల, వంకదాత పీత్య, విస్లావత్ శివరాం నాయక్, గోపిల్ నాయక్, వి. హీరా, హరియా, సెలవత్ అరవింద్, సభవత్, సూర్య, పట్లావత్ నీలా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

- బోడుప్పల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్
- అంబేద్కర్ కు నివాళులర్పించిన బిజెపి నేతలు



**బోడుప్పల్, ఏప్రిల్ 15 (పద్మక్రాంతి):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి భారతీయుడు అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కరుణాకర్, బోడుప్పల్ ఈస్ట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్, కరుణాకర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు జై కిషన్, సీనియర్ నాయకులు వేణు గోపాల్, రాజీ రెడ్డి, సతీష్, బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్

- మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- కొత్తూరు,తిమ్మాపూర్ లో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన లావణ్య దేవేందర్ యాదవ్
- హాజరైన వైస్ చైర్మన్,కౌన్సిలర్లు

**కొత్తూర్ ఏప్రిల్ 14 ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీ,వై జంక్షన్, తిమ్మాపూర్ లో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన సూచించిన మార్గంలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్,బ్యాగరీ ప్రసన్న లత యాదయ్య,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్ధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జంగ గళ్ళ కృష్ణయ్య,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,నాయకులు కర్రోల్ల లక్ష్మయ్య,సిటీ కేబుల్ వెంకటేష్, రవి నాయక్,శ్రీను చారి,భాస్కర్ గౌడ్,యాదయ్య,నరసింహ,జంగ గళ్ళ ప్రవీణ్,పాశం గణేష్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సింగిరెడ్డి పద్మారెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్లు, రాజకీయ నేతలు, మహిళలు,అభిమానులు



**బోడుప్పల్, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నిరంతర ప్రజా సేవకుడు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేశ్ యాదవ్, బుచ్చి యాదవ్, సుదర్శన్ రెడ్డి, నల్ల మాస విశ్వనాథ్ గౌడ్ పలువురు రాజకీయ నేతలు, డివిజన్ మహిళలు కాలనీవాసులు సింగిరెడ్డి పద్మా రెడ్డిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, భవిష్యత్తులో మరింత రాజకీయ ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సతీష్, పబ్బు సత్యనారాయణ, రాము, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు చీరల పంఫీణీ

**పద్మక్రాంతి ఏఫ్రీల్ 14, (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌజ్ డివిజన్ లో పారిశుధ్య కార్మికులకు చీరల పంఫీణీ చేశారు. షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో లంగర్ హౌస్ డివిజన్లోని మున్సిపల్ కార్మికులకు 50 మందిపారిశుద్ధ మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

- నత్తి మైసయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**బోడుప్పల్, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):**





మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించ నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలు, ఆకాంక్షల కోసం కృషి చేయాలని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు , బిజెపి నాయకులు గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దానగళ్ళ యాదగిరి, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు నత్తి దర్శన్, కామగళ్ల బాబు, గరుగుల యాకయ్య ,సగ్గ నరసింహ, బెక్కం శివ ,ఏసురాజు, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ త్యాగ ఫలితమే భారత రాజ్యాంగం



**మేడిపల్లి, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్లో మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రవీందర్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ త్యాగ ఫలితమే భారత రాజ్యాంగమని, ప్రపంచంలో ఏ దేశంలో లేని అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయనను నిత్యం స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని బండారి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల వినోద్, విహారిక కాలనీ అధ్యక్షుడు సంగేపాక సుధాకర్, ఏవి రమణారెడ్డి, రమేష్ గౌడ్, బండారి స్వామి, మల్లెల నరేందర్, నోముల పరమేష్, దంతూరి వెంకటేష్ గౌడ్, బత్తి సుమిత్ పాల్ రెడ్డి పలువురు డివిజన్ నాయకులు వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## చెంగచెర్ల అంబేద్కర్ నగర్లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించిన కొత్త రవి గౌడ్**

చెంగిచెర్ల, ఏప్రిల్ 14,(పద్మక్రాంతి):



రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగచెర్ల డబల్ బెడరూమ్ సమీపంలోని అంబేద్కర్ నగర్ (పిట్టాల బస్తీ)లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త రవి గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి త్యాగ ఫలితమే భారత రాజ్యాంగమని, అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ వాసులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అకాల మరణం పొందిన పారిశుధ్య కార్మికురాలు**

## కుటుంబానికి 20వేలు నగదు అందజేత

పద్మక్రాంతి ఏప్రిల్ 14, (రాజేంద్రనగర్ ప్రతినిధి):



అత్తాపూర్ సర్కిల్ పరిధిలో శాస్త్రి పురం దానమ్మ జోపిడి ప్రాంతంలో పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లో గత 15 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న పేరు పి.బాలమణి(50) అకస్మత్తుగా మరణించింది. దీంతో ఎఐటీయుసి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 20 రూ. లు నగదు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి అందజేసింది. శంషాబాద్ మండలం, పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన బాలమణి మరణ వార్త తెలుసుకున్న ఎఐటీయుసీ నేతలు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించారు.అనంతరంమృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు.తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) లు విక్రమ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు, రాజు, అనంతరం బాలమణి ప్రార్థివ దేవానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సానుభూతి ఎఐటియుసీ నేతలు తెలిపారు. మృతురాలి దాన సంస్కారాలు పూర్తి అయిన తర్వాత వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పెట్టిస్తామని కుటుంబం సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలనివారు ఓదార్చారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





యాచారం, ఏప్రిల్ 14,(పద్మక్రాంతి ):

మండలం పరిధిలోని కుర్మిద గ్రామంలో యువ జ్యోతి యూత్ సభ్యులు కల్లెపల్లి తరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన రాజనీతిజ్ఞుడు,చిరస్మరణీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బైకని శివకుమార్ ,సురేష్,శేఖర్, ప్రణయ్,ప్రసాద్,సురేందర్,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భారతావని ముద్దుబిడ్డ అంబేద్కర్

- వారి ఆశయ సాధన లో నడవాలి
- మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి



సామల సిద్దులు - యాదాద్రి, ఏప్రిల్ 14 ( పద్మక్రాంతి) :

యావత్ భారతావని గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బీ.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని సమాజంలో అణగారిన వర్గాలకు ఆయన అందించిన హక్కులు వెలకట్టలేనివని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా మలుచుకుని అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు.దేశం నేడు ఇంత పటిష్టంగా ఉందంటే దానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే పునాది అని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బీ. జగన్ మోహన్, కౌన్సిలర్లు కోమల్ల మౌనిక, వానరాసి మరియమ్మ, బీజన కళ్యాణి, యాట శివ, పాశికంటి సంపత్, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత, జూకంటి సంపత్, జెట్ట నీరజ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# గ్రామస్థుల ఆరోగ్యమే లక్ష్యం

- మే 1 నుండి గ్రామంలో బెల్ట్ షాపులు బంద్.!
- గ్రామ వికాసానికి సర్పంచ్ నరేష్ వినూత్న నిర్ణయం

సామల సిద్దులు - యాదాద్రి, ఏప్రిల్ 14 ( పద్మక్రాంతి) :

గ్రామస్తుల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా అన్ని వర్గాలతో కలిసి ముందుకు వెళ్తున్నామని సర్పంచ్ నడిమింటి నరేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో మంగళవారం ప్రజలు, గ్రామ పెద్దలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యవర్గం పలు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. సర్పంచ్ నరేష్ నేతృత్వంలోని గ్రామ పాలకవర్గం, గ్రామస్తుల సహకారంతో మే 1వ తేదీ నుండి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు మాత్రమే కాదని గ్రామస్థుల సంక్షేమం కూడా అని అన్నారు. మద్యం మహమ్మారి వల్ల నిరుపేద కుటుంబాలు చితికిపోతున్నాయని, యువత పెడదోవ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున బెల్ట్ షాపుల బంద్ ప్రతిపాదనను తాను గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లడంతో వారి ఆమోదంతో నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారు మే 1వ తేదీలోపు తమ వద్ద ఉన్న స్టాక్‌ను పూర్తిగా విక్రయించుకోవాలని మే 1 నుండి గ్రామంలో ఎక్కడా మద్యం అమ్మకాలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామని తెలిపారు.బెల్ట్ షాపుల రహిత గ్రామంగా దూదివెంకటాపురాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని అమలులోకి తీసుకొచ్చి రవాణాపై ఆంక్షలు విధించిందన్నారు. ఇసుక అవసరం ఉన్న వారు సంబంధిత ట్రాక్టర్ల యజమానులు పంచాయతీలో దరఖాస్తు చేసుకుని, తహశీల్దార్ అనుమతితో కేవలం గ్రామ అవసరాలకు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. గ్రామంలోని వాగు నుండి ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా చేయకుండా తీర్మానం చేశామని తెలిపారు.ఈ తీర్మానాలకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఇరుగదిండ్ల వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.




# డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి!





- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- నందివనపర్తి లో ఘనంగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

యాచారం, ఏప్రిల్ 14,(పద్మక్రాంతి):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగరి యాదగిరి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అత్యంత సామాన్య కుటుంబం నుండి వచ్చి దేశానికి రాజ్యాంగం రచించే స్థాయికి ఎదిగారన్నారు. అంబేద్కర్ కృషి, పట్టుదల దేశంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.కుల వివక్షలు అసమానతలు లేని సమాజం కొరకు ఆయన కలలు కన్నారని ఆదిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ జనిగే శ్రీశైలం,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య,వార్డు సభ్యులు,నిట్టి బీరప్ప,విజేత చంద్రకాంత్,నూకం శ్రీలత మహేందర్,కొండాపురం సంధ్య నాగరాజ్, మోలి రమేష్, చీటిమల బాగ్యమ్మ శాంతయ్య, బాబర్, సుస్మా శ్రీశైలం,హరి నాయక్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో నేడు బీఆర్ఎస్ భారీ సభ

- సభలో పాల్గొననున్న కేటీఆర్, చామకూర మల్లారెడ్డి
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామ రక్ష - జక్క వెంకట్ రెడ్డి
- సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన జక్క వెంకటరెడ్డి

పీర్జాదిగూడ, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలని కన్వెన్షన్ హాల్లో నేడు భారీ సభను నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొంటున్న నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందన చూపడంలో విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో మళ్లీ విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. పీర్జాదిగూడ (ఓల్డ్) పరిధిలో కూడా పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఆయన అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొంటున్నారని అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలన ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

మంచిర్యాల జిల్లా/ మందమర్రి ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):





మందమర్రి ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్కులో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 35వ జయంతి వేడుకలను జిఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి వివేక్ అనంతరం పతాకాన్ని ఆవిష్కరించి గ్రీన్ పార్కు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా సీనియర్ హిందీ పండిట్ జామి ప్రసాద్ రావు రాసిన పుస్తకాన్ని రచించగా, డీజీ ఎం కే కిరణ్ కుమార్ సంగీతం అందించిన అంబేద్కర్ థీమ్ సాంగ్ ను ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ సెల్ బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్త బొగ్గు గనుల ఏర్పాటు ద్వారా ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. సింగరేణి మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణే తమ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో డిసిపి ఏ భాస్కర్, ఎస్ ఓటు జి.ఎం ఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ సి హెచ్ అశోక్, అధ్యక్షుడు ఎస్ రమేష్, డీజీఎం ఎస్ సురేష్, ఎస్ ఇ సివిల్ శ్రీధర్, ఎస్ సి ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ చంద్రమౌళి, ఎస్టి ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ బాబు, దాసరి సుదర్శన్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కె హరి రామకృష్ణ, అధ్యక్షులు తారా చంద్, డివై పి.ఎం ఎండి అసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, భారీ సంఖ్యలో ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.






RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

- తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం
- భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్14(పద్మక్రాంతి):

రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవ-సరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూ-ర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర
- ప్రారంభించిన మంత్రి లోకేశ్



అమరావతి,ఏప్రిల్14(పద్మక్రాంతి):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని



సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు వెళ్తున్న విద్యార్థుల బృందానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు

- ముఠా గుట్టురట్టుచేసిన పోలీసులు

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు . ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. ఎటువంటి అనుమతులు లేకుండా ఓవర్సీస్ కన్‌స్టలెన్సీలను నడుపుతూ గ్రీస్, రుమేనియా దేశాల్లో ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ట్రివియల్ చాప్టర్ సంస్థకు చెందిన నిరుపమ, అరుణ్ రాజ్ లను జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గ్రీస్, రొమేనియా ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.50 వేల నుంచి రూ4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. బాధితులను నమ్మించేందుకు నకిలీ వర్క్ ఆథ=ౖజేషన్ లెటర్ ఇస్తూ మోసం చేస్తున్నారు. లైసెన్స్ లేకుండానే ఓవర్సీస్ కన్‌స్టలెన్సీ నడుపుతున్న ఈ ముఠా.. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ నిరుద్యోగులను ఆకర్షిస్తున్నారు. ఈ కేసులో మరో 8మంది నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ముఠాపై పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. విదేశాల్లో ఉద్యోగ ఆఫర్లు నకిలీవో, ఒరిజినల్ వో పోర్టల్‌లో ఏజెంట్ల వివరాలు చెక్ చేసుకోవాలని నిరుద్యోగులకు పోలీసులు సూచిస్తున్నారు.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

- ఇకనుంచి భారీగా జరిమానా విధింపు
- నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

న్యూఢిల్లీ,ఏప్రిల్14(పద్మక్రాంతి):

జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవ-ర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోటి÷ చేసింది. 10 శాతం వరకు ఓవ-ర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు



చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## ముత్తంగిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
# జయంతి వేడుకలు

పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్





పటాన్‌చెరు, ఏప్రిల్ 14 (పద్మక్రాంతి):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ముత్తంగి డివిజన్ పరిధిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ముత్తంగిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా, సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, కర్ణోల్లా రవి, గడ్డ యాదయ్య, గడ్డ పుణ్యవతి, దండోరా నర్సింహ, కృష్ణ చారి తో పాటు గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమానహక్కులు కల్పించిన ఘనత బాబా సాహెబ్‌దే

- జయంతి సభలో బిఆర్ఎస్ నేత పద్మాదేవేందర్

మెదక్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలు

- పలుచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):



తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. దాంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు మండుతుండటంతో ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. గురువారం నుంచి ఎండలు మరింత ఠారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటలవరకు బయటకు రావద్దని సూచించింది.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

నాగర్‌కర్నూల్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ÷ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మహానాడుపై టిడిపి కసరత్తు

అందుబాటులో ఉన్న నేతలతో లోకేశ్ చర్చలు

అమరావతి,ఏప్రిల్14(పద్మక్రాంతి):

మేలో నిర్వహించే మహానాడుపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో సమావేశ-మయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. లోకేశ్‌తో భేటీకి ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మరికొందరు కీలక నేతలు హాజ-రయ్యారు. మేలో జరిగే మహానాడు నిర్వహణపై ప్రధానంగా చర్చించారు. ఈసారి మహానాడును నిర్వహించడానికి శ్రీకాకుళం జిల్లా రణస్థలం, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఈ ప్రాంతాలను టీడీపీ హైకమాండ్ పరిశీలిస్తోంది. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు ఈ రెండు ప్రాంతాల్లో స్థలాలు పరిశీలించాలని నారా లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల17వ తేదీన మహానాడు స్థల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు. మహానాడులోపు పార్టీకి సంబంధించి అన్ని కమిటీల ఎంపికపైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్టీ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులను కూడా ఖరారు చేస్తామని లోకేశ్ తెలిపారు. పొలిట్ బ్యూరోలో కీలక మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. మండల స్థాయి నాయకులను పొలిట్ బ్యూరోలోకి తీసుకోడానికి హై కమాండ్ ఆలోచిస్తోందని అన్నారు.

## ఓఆర్‌ఆర్‌పై ప్రమాదం: ఇద్దరు మృతి

హైదరాబాద్,ఏప్రిల్14(పద్మక్రాంతి):

రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు పై ప్రమాదం జరిగింది. మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## మహిళా బిల్లు, డి లిమిటేషన్‌పై 16న చర్చ

- బిల్లుపై ఎంపిలకు సమాచారం

న్యూఢిల్లీ,ఏప్రిల్14(పద్మక్రాంతి):

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ.. సంబంధిత ప్రతులను వారికి పంపింది. నూతన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెరగనుండగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలకు పెరిగే అవకాశముంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు పక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా




ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జి5

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం.త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷–లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

## జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి



హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హా తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.




## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?



జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై–వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్–ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.




## రూటు మార్చిన ఎంఎస్ రాజు

ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్.

ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.




### లెనిన్స్
### నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.